సాక్షి
గుంటూరు
మంగళవారం । 4 । మార్చి । 2025



కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తెనాలిటౌన్: తెనాలి బాలాజీరావుపేట, అయ్యప్ప పురం, ప్రధాన అయ్యప్ప దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కనులపండువగా ప్రారంభమయ్యాయి.



ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నరసరావుపేట రూరల్: రెడ్డినగర్‌లోని వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి విశేష అభిషేకాలు జరిపారు.

అప్పాపురం ప్రభకు గ్రామోత్సవం



నాదెండ్ల: మహాశివ రాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లలో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వచ్చిన అప్పాపురం గ్రామ ప్రభకు సోమవారం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (మంగళ)	సహరి (బుధ)
గుంటూరు	6.21	5.07
నరసరావుపేట	6.23	5.09
బాపట్ల	6.21	5.07

భృతి.. భ్రాంతి

నిరుద్యోగులకు శఠగోపం

- ఎన్నికల ముందు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామంటూ ఊదరగొట్టిన చంద్రబాబు
- అధికారంలోకి వచ్చాక ఎగనామం
- నేడు ఊసెత్తని కూటమి ప్రభుత్వం
- 2014లో ఇదే తరహాలో మోసం
- నిరుద్యోగుల మండిపాటు

కొరిటెపాడు(గుంటూరు): కూటమి ప్రభుత్వ మోసం బట్టబయలైంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే వరకూ నెలకు రూ.3 వేలు చొప్పున భృతి ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. తీరా గద్దెనెక్కి తొమ్మిది నెలలు కావస్తున్నా దాని ఊసే లేదు. హామీ అమలుపై ఒక్క అడుగూ ముందుకు పడలేదు. నిరుద్యోగులకు భృతి అందించే ప్రతిపాదనే ప్రభుత్వం వద్ద లేదని అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థం అవుతోంది. చంద్రబాబు హామీలను నమ్మిన నిరుద్యోగులకు మరోసారి నిరాశే మిగిలింది.



ఆందోళనలో నిరుద్యోగులు

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సుమారు 90 వేల నుంచి లక్ష మంది దాకా నిరుద్యోగులు ఉన్నట్లు అధికారులు అంచనా. ఇచ్చిన హామీ మేరకు వీరందరికీ భృతి కింద నెలకు రూ. 30కోట్లు చెల్లించాలి. ఇదే కాకుండా కూటమి సర్కార్ డీఎస్సీ నిర్వహించకుండా కాలయాపన చేస్తోంది. గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో దాదాపుగా 20 వేల మందికి పైగా బీఎడ్, డీఎడ్ అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు తొలి సంతకాన్ని నమ్మి హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర ప్రాంతాల్లో కోచింగ్ తీసుకుంటున్నారు. ఇందుకు వేలాది రూపాయలు ఖర్చు అవుతుండటంతో కొందరు అప్పులు చేశారు. అయితే, ప్రభుత్వం టెట్‌తో సరిపెట్టింది. ఇప్పటి వరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా వాయిదాల మీద వాయిదా వేస్తుండటంతో అభ్యర్థులు దిగాలు చెందుతున్నారు. ఇతర ఉద్యోగాల భర్తీకి సంబంధించి కూడా ఇప్పటిదాకా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేదు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు ఇవ్వాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

2014లో ఇదే తరహా మోసం

2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదే తరహా మోసం చేశారు. 600కు పైగా హామీలు ఇచ్చి గద్దెనెక్కారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజలను దగా చేశారు. నిరుద్యోగంపై ఒక అడుగు ముందుకేసి జాబు రావాలంటే బాబు రావాలి.. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని కపట ప్రేమ ప్రదర్శించారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు యువనేస్తం పేరుతో ముందుకొచ్చారు. గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో వేలాది మంది నిరుద్యోగులు ఉంటే వివిధ నిబంధనలతో కొర్రీ పెట్టారు. కొంతమందికి మాత్రమే రూ.1000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించి చేతులు దులుపుకున్నారు. దీంతో 2019 ఎన్నికల్లో యువతీ, యువకులు టీడీపీకి గుణపాఠం చెప్పారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారు. 2024లో ఎన్నికల వేళ అధికారం కోసం ఇదే మోసానికి పాల్పడ్డారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు చొప్పున భృతి చెల్లిస్తామని హామీలు గుప్పించి, ఓట్లు దండుకున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక భృతి గురించి ఊసెత్తడం లేదు.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు భృతి ఇవ్వాలి. జిల్లాలో లక్షలాది మంది చదువుకుని ఉద్యోగాలు లేక కూలీ పనులకు వెళ్తున్నారు. ప్రభుత్వం అప్పుల్లో ఉంది.. హామీలు అమలు చేయలేం అని చెప్పడం సిగ్గుచేటు.

–ఎం.నరేంద్రరెడ్డి, ముత్యాలరెడ్డి నగర్



ఉద్యోగం కోసం ఎదురుచూపులు

నేను బీటెక్ పూర్తి చేశాను. ప్రస్తుతం ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాను. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ఇంటికో ఉద్యోగం లేదా నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు. గెలిచాక కనీసం ఇస్తారో లేదో కూడా చెప్పడం లేదు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలు అని స్పష్టంగా అర్థం అవుతోంది. .

–తూము వెంకటేశ్వరరెడ్డి, కొరిటెపాడు



మోసం చేయడం చంద్రబాబు నైజం

నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం రాకపోవడంతో ఇంటి దగ్గరే ఉంటున్నా. కూటమి పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో చదువుకున్న ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు భృతి ఇస్తామని చెప్పారు. యువకులు నమ్మి చంద్రబాబుకు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరం.

–మేడగం తిరుపతయ్య, గుంటూరువారి తోట.

న్యూస్‌రీల్

నేడు వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సమావేశం




మంగళగిరి టౌన్: జిల్లా వైఎస్సార్ సీపీ రెండవ కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లి రోడ్డులో ఉన్న ఫార్చ్యూన్ గ్రాండ్‌లో నిర్వహిస్తున్నట్లు సోమవారం పార్టీ కార్యాలయ వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. ఈ సమావేశానికి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు అధ్యక్షత వహించనున్నారని, ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల రెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొంటారని పేర్కొన్నాయి. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు, జిల్లా, నియోజకవర్గ వివిధ విభాగాల అనుబంధ అధ్యక్షులు, పార్టీ కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని కోరాయి.

నేడు వైద్య కళాశాల 74వ స్నాతకోత్సవం

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల 74వ స్నాతకోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జునకొండ వెంకటసుందరాచారి తెలిపారు. వైద్య కళాశాల జింఖానా ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి.ఎస్.వి.ఎల్.నరసింహం హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

యార్డుకు భారీ స్థాయిలో మిర్చి బస్తాలు



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం భారీ స్థాయిలో 1,82,384 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,55,229 అమ్మకాలు జరిగాయి. ఈ సీజన్‌లో ఈ స్థాయిలో మిర్చి బస్తాలు రావడం ఇదే ప్రథమం. శని, ఆదివారాలు సెలవు కావడంతో ఆదివారం రాత్రి నుంచే వాహనాల్లో రైతులు మిర్చి బస్తాలను తీసుకురాగా యార్డు నిండిపోయింది. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల సగటు ధర రూ.9,000 నుంచి రూ.15,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల సగటు ధర రూ.10,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.7,700 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 71,945 బస్తాలు నిల్వ ఉన్నట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎ.చంద్రిక తెలిపారు.

డిగ్రీ పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ఈ ఏడాది ఏప్రియల్‌లో నిర్వహించనున్న డిగ్రీ రెండవ సెమిస్టర్, వన్‌టైమ్ పరీక్ష ఫీజు షెడ్యూల్‌ను విడుదల చేశామని సీఈ ఎ శివప్రసాదరావు తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈనెల 25 ఆఖరు తేదీగా నిర్ణయించామని, రూ.100 ఆలస్య రుసుంతో ఈనెల 27వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ప్రాక్టికల్, ప్రాజెక్ట్, వైవా–ఓసీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి, థియరీ పరీక్షలు 25వ తేదీ నుంచిప్రారంభమవుతాయని చెప్పారు. పరీక్ష ఫీజు తదితర వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని తెలిపారు.

హెచ్‌ఎం, ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలు విడుదల

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్, మున్సిపల్ యాజమాన్యాల్లోని పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుల తోపాటు ఉపాధ్యాయుల సాధారణ సీనియార్టీ జాబితాలను విడుదల చేసినట్లు పాఠశాల విద్య ఆర్జేడీ బి. లింగేశ్వరరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ (టీఐఎస్) ఆధారంగా రూపొందించిన జాబితాలను ఆర్జేడీ కార్యాలయంతో పాటు గుంటూరు జోన్ పరిధిలోని డీఈవో కార్యాలయాల నోటీసు బోర్డులతో పాటు, విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సీనియార్టీ జాబితాలపై అభ్యంతరాలు ఉన్న పక్షంలో వాటిని ఈనెల 10వ తేదీ లోపు సమర్పించాలని సూచించారు. ఉపాధ్యాయుల పూర్తి పేరు, కేటగిరీ వివరాలతో పాటు సీనియార్టీ జాబితాలో చోటు చేసుకున్న తప్పిదాన్ని స్పష్టంగా పేర్కొంటూ, ఆధారాలు సమర్పించాలని తెలిపారు. గడువు ముగిసిన తరువాత అందిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోబడవని, ఫిర్యాదుల పరిష్కార కమిటీ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. ఇతర వివరాలకు ఆర్జేడీ, డీఈవో కార్యాలయాల్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

సజావుగా సీనియర్ ఇంటర్ పరీక్షలు



గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులకు సోమవారం పరీక్షలు సజావుగా జరిగాయి. గుంటూరు జిల్లావ్యాప్తంగా 87 కేంద్రాల పరిధిలో 29,710 మంది విద్యార్థులకు గానూ 29,265 మంది పరీక్షలు రాశారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐవో జీకే జుబేర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఆయనతో పాటు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.









కౌంటింగ్ అ'టెన్షన్'

గుంటూరు ఏసీ కాలేజీలో ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రారంభమైంది. మొత్తం 483 పోలింగ్ బూత్‌లలో పోలైన 2,41,493 ఓట్లను బ్యాలెట్ బాక్స్‌ల నుంచి తీశారు. 50 చొప్పున 4,828 బండిల్స్, మిగిలిన 93 ఓట్లతో ఒక బండిల్‌లో కట్టే ప్రక్రియ మధ్యాహ్నం పూర్తయింది. ప్రస్తుతం 28 టేబుల్‌లకు రౌండ్‌కు 1000 చొప్పున ఓట్లను ఇచ్చి కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవతేజ, పల్నాడు కలెక్టర్ పి.అరుణ్‌బాబు పర్యవేక్షిస్తున్నారు.

'ఆలపాటి' దూకుడు

- గుంటూరు ఏసీ కాలేజీలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం
- అన్ని రౌండ్లలో ఆలపాటి ముందంజ

మొదటి రౌండ్ ఫలితం

సాయంత్రం 5:00 గంటలకు మొదటి రౌండులో 28,312 ఓట్లు లెక్కింపు పూర్తయ్యే సమయానికి చెల్లుబాటు అయిన ఓట్లు 25,242. చెల్లని ఓట్లు 3,070

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి	–17,194
పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు	– 7214
మెజారిటీ	– 9,980

రెండో రౌండ్

రాత్రి 6:45 గంటలకు రెండో రౌండ్‌లో 56,312 ఓట్లు లెక్కింపు పూర్తయ్యే సమయానికి చెల్లుబాటు అయిన ఓట్లు 50,237. చెల్లని ఓట్లు 6075

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి	– 34,721
పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు	– 13,956
మెజారిటీ	– 20,765

మూడో రౌండ్

రాత్రి 8:15 గంటలకు జరిగిన మూడో రౌండ్‌లో 80,305 ఓట్లు. లెక్కింపు పూర్తయ్యే సమయానికి చెల్లుబాటు అయిన ఓట్లు 71,252. చెల్లని ఓట్లు. 9053

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి	– 51,443
పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు	– 21,360
మెజారిటీ	– 30,083 ఓట్లు

నాల్గవ రౌండ్

రాత్రి 10 గంటలకు నాల్గవ రౌండ్‌లో 1,12,297 ఓట్లు లెక్కింపు పూర్తయ్యే సరికి చెల్లుబాటు అయిన ఓట్లు 1,00,209. చెల్లని ఓట్లు 12,088

తెలుగుదేశం అభ్యర్థి ఆలపాటి	– 67,679 ఓట్లు
పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు	– 29,188 ఓట్లు
మెజారిటీ	– 38,491

సాక్షి ప్రతినిధి, గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు దిశగా సాగుతున్నారు. నాలుగు రౌండ్లు ముగిసే సరికి మొత్తం 28 టేబుళ్లలో 1,12,297 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యింది. ఇందులో 1,00,209 ఓట్లు చెల్లుబాటు కాగా, 12088 చెల్లలేదు. సుమారు పది శాతం ఓట్లు చెల్లకపోవడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు 67679 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు 29,188 ఓట్లు వచ్చాయి. ఇద్దరి మధ్యా 38,491 ఓట్ల వ్యత్యాసం ఉంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. పోస్టల్ బ్యాలెట్‌లో 371 ఓట్లు వచ్చాయి. అందులో 316 చెల్లుబాటు కాగా, 55 చెల్లలేదు. మొత్తం 483 పోలింగ్ బూత్‌లలో పోలైన 2,41,493 ఓట్లును బ్యాలెట్ బాక్స్‌ల నుంచి తీసి 50 చొప్పున 4,828 బండిల్స్ కట్టారు. మిగిలిన 93 ఓట్లతో బండిల్‌లో కట్టే ప్రక్రియ మధ్యాహ్నం సమయానికి పూర్తయింది. ప్రస్తుతం 28 టేబుళ్లకు రౌండ్‌కు 1000 చొప్పున ఓట్లను ఇచ్చి కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియను పరిశీలకురాలు పి. కరుణ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవతేజ, పల్నాడు కలెక్టర్ పి. ఆరుణ్ బాబు పర్యవేక్షిస్తున్నారు.

ఉదయం నుంచి లెక్కింపు ప్రక్రియ ప్రారంభం

సోమవారం ఉదయం నుంచి గుంటూరులోని ఏసీ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాలుకు చేర్చి , పోలింగ్ అయిన ఓట్లు సరిచూసి వాటిని కట్టలు కట్టారు. పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు హాలులో కూర్చొని ప్రక్రియను పరిశీలిస్తుండగా కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. చెల్లని ఓట్లను వేరు చేశారు. చెల్లిన ఓట్లను మొదటి ప్రాధాన్యత ఓటు ప్రకారం అభ్యర్థులకు కేటాయించిన ట్రేలలో వేసి లెక్కిస్తున్నారు.

అమరేశ్వరుని బ్రహ్మోత్సవ ఆదాయం రూ.44.50 లక్షలు

అమరావతి: ప్రసిద్ధ బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు. దేవదాయశాఖ ప్రత్యేక అధికారి ఈ.సత్యనారాయణరెడ్డి సమక్షంలో 10 హుండీలతో పాటుగా తాత్కాలిక హుండీలను తెరచి అందులో నగదును లెక్కించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం హుండీల ఆదాయం రూ.28,61,262 వచ్చిందన్నారు. పూజా టికెట్లు, శివరాత్రి ప్రత్యేక అభిషేక పథకం, లడ్డూ ప్రసాదం ద్వారా మొత్తం రూ.15,89,493 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది శివరాత్రికి మొత్తం రూ.44,50,755 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.



స్వామి దివ్య అవతారం

నమో నారసింహా.. నరమృగవేషా !

- రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- 13న అర్ధరాత్రి స్వామి కల్యాణ మహోత్సవం
- 14న దివ్య రథోత్సవం

మంగళగిరి: ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన మంగళాద్రి శ్రీలక్ష్మీనారసింహుడి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం ఏడు గంటలకు స్వామిని పెండ్లి కుమారుడిని చేయడంతో ఉత్సవాలు ప్రారంభమై, 16 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 6వ తేదీ రాత్రి ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన ధ్వజారోహణం ప్రారంభమవుతుంది. ప్రతి రోజు ఒక వాహనంపై భక్తులకు స్వామి దర్శనమివ్వనున్నారు. ధ్వజారోహణం రోజే స్వామి కల్యాణానికి భక్తులు, దేవతలను ఆహ్వానిస్తూ భక్తాగ్రేసురుడైన గరుత్మంతుడిని ధ్వజంపై ప్రతిష్టిస్తారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కలగజేసేందుకు దేవతలందరినీ వారి విధుల్లో నియమిస్తారు.

పలు వాహనాలపై గ్రామోత్సవం

అనంతరం శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు హనుమంత వాహనం, శనివారం రాజరాజాధివాహనం, ఆదివారం ఉదయం ముత్యాల పల్లకి వాహనం, రాత్రి యాలి వాహనం, సోమవారం ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి సింహ వాహనం, మంగళవారం ఉదయం హంస వాహనం, రాత్రి గజవాహనం, బుధవారం ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి పొన్న వాహనం, గురువారం ఉదయం అశ్వ వాహనాలపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. శ్రీదేవి , భూదేవి సమేతుడైన శ్రీవారు పురవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. ఉత్సవాలలో భక్తులతో పాటు కైంకర్యపరులు, ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మికవేత్తలు పాల్గొని స్వామిని దర్శించుకుంటారు. ఉత్సవాలలో ముఖ్యంగా పొన్న వాహనం సేవ అత్యత ప్రధానమైనది.

రథోత్సవానికి ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి కల్యాణం 13వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు కల్యాణ వేదిక మైదానంలో జరగనుంది. వేలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. స్వామి ఎరుక్కోల మహోత్సవం జరుపుకుని కల్యాణ వేదిక పైకి చేరుకుని భక్తులకు దర్శనమిస్తారు. 14వ తేదీ శుక్రవారం ఉదయం బంగారు గరుడోత్సవం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు స్వామి దివ్య రథోత్సవం జరుగుతుంది. మెయిన్‌బజార్‌లోని మిద్దె సెంటర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకుని అక్కడ పూజలు అందుకుని తిరిగి ఆలయానికి ఉత్సవం చేరుకుంటుంది. లక్షలాది సంఖ్యలో భక్తులు రథోత్సవంలో పాల్గొంటారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఆలయం వద్ద ప్రత్యేకంగా సాయంత్రం ఆరు నుంచి పది గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో సోమవారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. 8,000 గరిష్ఠం : రూ. 10,200

మోడల్ ధర రూ. 9,000

క్లుప్తంగా

లింగ నిర్ధారణపై వాణిజ్య ప్రకటనలు నిషేధం



గుంటూరు మెడికల్: పీసీపీఎన్‌డీటీ చట్ట ప్రకారం జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల నిర్వాహకులు లింగ నిర్ధారణపై వాణిజ్య ప్రకటనలు ఇవ్వ కూడదని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొర్రా విజయ లక్ష్మి తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్ట ప్రకారం ఎవరైనా వాణిజ్య ప్రక టనలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటిసారి తప్పునకు మూడు సంవత్సరాలు జైలు, రూ. 50వేలు జరిమానా, ఐదేళ్లపాటు ఎన్‌ఎంసీ నుంచి మెడికల్ ప్రాక్టీస్ చేసేందుకు అనుమతి ఉం డదని తెలిపారు. రెండోసారి లింగనిర్ధారణ చేస్తే ఐదేళ్ల పాటు జైలు, రూ. లక్ష జరిమానా, శాశ్వతంగా వైద్య వృత్తికి దూరమవుతారని ఆమె పేర్కొన్నారు.

సీనియారిటీ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా పరిధిలోని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయుల సాధారణ సీనియారిటీ జాబితాపై అభ్యంత రాలు ఉంటే ఈనెల 10వతేదీ లోపు తెలియచే యాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్ర కళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న హెచ్‌ఎం లు, ఉపాధ్యాయుల సాధారణ సీనియారిటీ జాబితాను ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ (టీఐఎస్) ద్వారా రూపొందించామన్నారు. జాబితాలు జిల్లా విద్యాశాఖ, ప్రాంతీయ సం యుక్త సంచాలకుల కార్యాలయాలతో పాటు విద్యాశాఖ వెబ్‌సైట్, నోటీసు బోర్డుల్లో అందు బాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యంత రాలు తెలిపే ఉపాధ్యాయులు తమ పూర్తిపే రుతో కూడిన వివరాలు, జాబితాలోని తప్పిదం స్పష్టంగా పేర్కొనటంతో పాటు ఆధారాలు సమర్పించాలని సూచించారు. గడువు ముగిసిన తరువాత అందిన అభ్యంత రాలను పరిగణనలోకి తీసుకోమన్నారు. వచ్చిన అభ్యంతరాలపై ఫిర్యాదుల పరిష్కార కమిటీ పరిశీలించి తుది నిర్ణయం తెలియచే స్తారని తెలిపారు. వివరాలకు జిల్లా విద్యాశా ఖ, జోనల్ విద్యాశాఖ కార్యాలయాలలో సం ప్రదించాలన్నారు.

బంగారం చోరీ కేసులో మరో నిందితుడి అరెస్టు

మంగళగిరి: ఆత్మకూరు అండర్ బైపాస్ వద్ద ఫిబ్రవరి 5న జరిగిన ఐదు కేజీల బంగారం కేసులో మరో నిందితుడిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. చోరీలో ఐదవ నిందితుడు ఖాజావలి కోర్టులో లొంగిపోయేం దుకు రాగా, నిఘా ఉంచిన అధికారులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. నిం దితులందరిని అరెస్ట్ చేసిన పోలీసులు విచా రణ అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే.

లైట్ ఫుడ్.. గుడ్



- పరీక్షల సమయంలో డైట్‌పై శ్రద్ధ అవసరం
- నూనె పదార్థాలతో అతి దాహం
- తిన్న తర్వాత పాలు తాగడం మంచిది
- చికెన్, మటన్‌లకు దూరంగా ఉండాలి

గుంటూరు మెడికల్: పిల్లల ఆహారం విషయంలో తల్లిదండ్రులు ఎప్పుడూ కంగారు పడుతూనే ఉం టారు. పరీక్షల సమయంలో ఇక ఆందోళన చెప్పన వసరం లేదు. చదువు ధ్యాసలో పడి విద్యార్థులు కూడా సరిగ్గా తిండి తినకపోతే నీరసించి పరీక్షలు రాయలేకపోతారు. ఇటువంటి సమయాల్లో తల్లి దండ్రులే డైట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల ఆహారం విష యంలో తీసుకోవాల్సిన జాగ్రతలపై 'సాక్షి' అంది స్తున్న ప్రత్యేక కథనం.

టిఫిన్‌గా నూనె పదార్థాలు వద్దు

ఉదయం తీసుకునే అల్పాహారంలో నూనె వస్తువులు లేకుండా చూసుకోవాలి. ఆయిల్ ఫుడ్స్‌ను బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవడం వల్ల తరచూ దాహం వేస్తుంది. పరీక్ష రాసే సమయంలో విద్యా ర్థులు ఇబ్బంది పడతారు. తప్పనిసరిగా అల్పా హారం తీసుకోవాలి. లేకపోతే బ్లడ్ గ్లూకోజ్ లెవల్స్ పడిపోయి త్వరగా నీరసించి పోతారు. సులువుగా అరిగిపోయే ఆహార పదార్థాలను టిఫిన్‌గా తీసుకో వాలి. ఇడ్లీ చాలా మంచిది. మిక్స్‌డ్ వెజిటబుల్ కిచిడీ, గోధుమ రవ్వ ఉప్మా కూడా బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవచ్చు. టిఫిన్ తిన్నాక పాలు తాగడం మర్చి పోవద్దు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల లోపు బ్రేక్‌ఫాస్ట్ ముగించాలి.

జ్ఞాపకశక్తి కోసం బీ-12 విటమిన్ అవసరం

విద్యార్థులు చదివింది గుర్తుపెట్టుకోటానికి విట మిన్- బీ12 ఉపయోగపడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుదలకు ఉపయోగపడే ఈ విటమిన్ మాం సపు ఉత్పత్తుల్లో అధికంగా లభిస్తుంది. అయితే, చికెన్, మటన్‌లను వేపుళ్లుగా చేసుకుని తినకుండా కూరలాగా తింటే పరీక్షల సమయంలో ఇబ్బంది లేకుండా ఉంటుంది. మాంసం తినటానికి ఇష్ట పడని వారు రోజుకు రెండు ఉడికించిన గుడ్లు తినడం మంచిది. మధ్యాహ్నం భోజనంలో ఒక ఆకుకూర తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. కూరగాయలతో చేసిన కూర, పెరుగు లేదా మజ్జిగ తీసుకోవాలి. భోజనం అనంతరం ఏదైనా ఒక పం డు తింటే మంచిది. సాయంత్రం నాలుగు గంట లకు స్నాక్స్ తీసుకోవాలి. ఫాస్ట్ ఫుడ్స్ , చాక్లెట్లు వద్దు. వేరుశనగ పప్పులతో చేసిన ఉండలు తీసు కుంటే మంచిది.

రాత్రి 7.30కల్లా భోజనం ముగించాలి

రాత్రి భోజనం 7.30 గంటలకల్లా ముగిస్తే చాలా మంచిది. పప్పుకూర, రసం, సాంబారు, పెరుగు, మజ్జిగ ఉండేలా చూసుకోవాలి. నిద్రకు గంట ముం దుగా గ్లాసు పాలు తాగడం ఉత్తమం. రాత్రిళ్లు ఎక్కువ సమయం వేచి ఉండవద్దు. సరిపడా కంటికి నిద్ర లేకపోతే అనేక అనర్థాలు తలెత్తుతాయి. కనీసం ఏడు గంటలు నిద్ర పోవడం మంచిది. సీజన్‌లో లభించే పండ్లు, ముఖ్యంగా విటమిన్ సీ ఎక్కువగా లభించేవి తీసుకోవడం చాలా మంచిది.

మాంసాహారం తగ్గించటం ఉత్తమం



పరీక్షల సమయంలో విద్యా ర్థుల్లో విపరీతమైన ఒత్తిడి వల్ల ఇరిటబుల్ బౌల్ సిం డ్రోమ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వాం తులు, విరోచనాలు, కడుపులో నొప్పి వంటి లక్షణాలు ఇందులో కనిపిస్తాయి. విద్యార్థులు సాఫ్ట్ డైట్ తీసుకోవా లి. ముఖ్యంగా వెజిటబుల్స్, ఫ్రూట్స్ సలాడ్స్ ఎక్కువగా తీసుకుని మాంసాహార ఉత్పత్తులు సాధ్యమైనంత మేరకు తగ్గించడం చాలా మంచి ది. రాత్రిపూట 7 గంటలకల్లా భోజనం చేయాలి. ఉదయం 5 గంటలకల్లా నిద్ర లేవాలి. బ్రష్ చేశాక పాలు, గుడ్లు, పౌష్టికాహారం తీసుకోవాలి.

– డాక్టర్ యడ్ల హనుమాన్ ప్రసాద్, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, గుంటూరు

'పోసాని'ని అంతర్జాతీయ ఉగ్రవాదిలా ట్రీట్ చేస్తున్నారు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు



మాట్లాడుతున్న అంబటి రాంబాబు

నగరంపాలెం (గుంటూరు వెస్ట్) : అరవై ఏళ్లకు పైబడిన ప్రముఖ నటుడు, రచయిత, నిర్మాత పోసాని కృష్ణమురళీని అంతర్జాతీయ ఉగ్రవా దిలా కూటమి ప్రభుత్వం ట్రీట్ చేస్తోందని వైఎ స్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. సోమవారం రాత్రి నటుడు పోసానికి ఈనెల 13 వరకు రిమాండ్ విధించగా, అనంతరం గుం టూరు జిల్లా జైలుకు నరసరావుపేట రెండో పట్టణ పోలీసులు తీసుకొచ్చారు. ఈ క్రమంలో అంబటి రాంబాబు, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు సిడి.భగవాన్, పార్టీ శ్రేణులు, న్యాయ వాదులు ఆయన్ను పరామర్శించేందుకు వచ్చారు. జిల్లా జైలు బయట ఉండి పోసానిని నాయకులు పలకరించారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడారు. గత నవంబర్‌లో టీడీపీ నేతలపై పోసాని కృష్ణమురళి అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతల ఫిర్యాదులపై అరెస్ట్ చేయడం సరికాదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30కి పైగా కేసులు నమోదు చేయడం పరిశీలిస్తే కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని ఆరోపించారు. పోసాని వైఎస్సార్ సీపీకి అనుకూలంగా మాట్లా డారని వేధించే కార్యక్రమాలు చేపట్టడం దుర్మా ర్గమని మండిపడ్డారు. గుండెకు సంబంధించి సమస్యలతో బాధపడుతున్న ఆయన్ను ఈ విధం గా ట్రీట్ చేయడం సరికాదని అన్నారు. ఇటీవల పోసాని మాట్లాడిన బూతులు అంటూ ఏబీఎన్, టీవీ-5 ప్రసారం చేస్తున్నారన్నారు. అయితే, ప్రస్తుత శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు గతంలో మాజీ సీఎం వైఎస్. జగ న్‌పై మాట్లాడిన బూతులు, టీడీపీ నేత పట్టాభి చేసినవి బూతులు కావా ? అని ప్రశ్నించారు. డెప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గతంలో నా..కొ డ..ల్లారా, చెప్పులతో కొడతానని, పోలీసులను తిట్టిన కింజరపు అచ్చెన్నాయుడు, ఇక చంద్ర బాబు, లోకేష్‌లు ఎన్నిసార్లు బూతులు మాట్లాడ లేదు అని అంబటి గుర్తుచేశారు. గత ప్రభుత్వా నికి బూతులు తిట్టిన వారికి అనేక పదవులు ఇచ్చారని తెలిపారు. అయ్యన్నపాత్రుడికి శాసన సభ స్పీకర్, పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం, రఘురామకృష్ణరాజుకు డెప్యూటీ స్పీకర్, అచ్చె నాయుడుకి వ్యవసాయశాఖ మంత్రి, పట్టాభికి నామినిటెడ్ చైర్మన్ పదవులు కేటాయించారని ధ్వజమెత్తారు. ఏదో అనుచితంగా మాట్లాడిన పోసానిని ఈ విధంగా ట్రీట్ చేయడం ఎంత వరకు సమంజసమని అంబటి రాంబాబు ప్రశ్నించారు. త్వరలో జమిలి ఎన్నికలు వస్తే, రెడ్ బుక్ లోకేష్‌కు సరైన సమయంలో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారని ఆరోపించారు. పోసానికి వైఎ స్సార్ సీపీ నీడలా అండగా ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం దుర్మార్గపు, చీకటి రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. కలకాలం అధికారంలో ఉంటామని కలలు కనవ ద్దని, వైఎస్సార్ సీపీకి మంచి రోజులు వస్తాయని చెప్పారు. హోం మంత్రి అనిత మైకు ముందేనని, అధికారం మొత్తం కూడా లోకేష్‌దేనని విమర్శిం చారు. ఒక డీఎస్పీని కూడా బదిలీ చేయలేని ఆమె గురించి సీరియస్‌గా మాట్లాడుకునే పరిస్థితి లేదని చెప్పారు. ఇటీవల పోసాని కృష్ణమురళి రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారని, అయినప్పటికీ ఆయన చొక్కా పట్టుకుని తీసుకె ళ్లడం దారుణమని ఖండించారు. నగర డెప్యూటీ మేయర్ బాలవజ్రబాబు (డైమండ్ బాబు), న్యాయవాదులు కళ్లం హరికృష్ణారెడ్డి, మొండితోక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు క్రీడా, సాంస్కృతిక పోటీలు



మాట్లాడుతున్న రాధారాణి

గుంటూరు మెడికల్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని మహిళ ఉద్యో గుల్లో మనోధైర్యం, మానసిక వికాసం, పని ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎం.రాధారాణి చెప్పారు. సోమవారం గుంటూరులోని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ హాలులో జరిగిన సమా వేశంలో ఆమె మాట్లాడారు. మహిళ ఉద్యోగు లకు మార్చి 4, 5 తేదీల్లో మధ్యాహ్నం 2గం టల నుంచి క్రీడలు, సాంస్కృతి పోటీలు ఉం టాయని తెలిపారు. 4న లెమన్ అండ్ టీ స్పూన్, మ్యూజికల్‌చైర్స్, టగ్గాఫ్ వార్, బాల్ అండ్ బాస్కెట్ పోటీలు జరుగుతాయని చెప్పారు. 5న డ్యాన్స్, పాటలు పాడడం, ఒక్క నిమిషం తెలుగు మాట్లాడటం, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు పాల్గొనాలని ఆమె కోరారు. విజేతలకు 8న గుంటూరులోని ఎన్జీవో హోంలో ఉదయం 10 గంటలకు మహిళ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ సెక్రటరీ కె.శివజ్యోతి, కోకన్వీనర్ శైలజ, కోచైర్‌పర్సన్ అంజలి, నగర చైర్‌పర్సన్ లక్ష్మీప్రసన్న, జసింత, విజయలక్ష్మి, జైనాబి పాల్గొన్నారు.

మిర్చి రైతులకు అండగా ఉంటాం !

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నేతలు



రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సంఘ నాయకులు

లక్ష్మీపురం: మిర్చి రైతులకు అండగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నేతలు స్పష్టం చేశారు. సోమవారం గుంటూరు మిర్చి యార్డును నేతలు సందర్శించారు. రైతుల కష్టాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పి.జమలయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన రూ.11,781 మద్దతు ధరతో రైతుల ఆశలు అడియాసలయ్యాయని తెలిపారు. కనీసం రూ.20వేలు అయినా ప్రకటి స్తారని ఎదురు చూశారని పేర్కొన్నారు. తీరా గుంటూరు మార్కెట్ యార్డుకు వస్తే వ్యాపా రస్తుల దోపిడీకి రైతులు బలి అవుతున్నారని చెప్పారు. మచ్చు, కమిషన్, గోతం పేరులతో క్వింటాకు వెయ్యి రూపాయల వరకు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆసియా లోనే అతి పెద్దదైన గుంటూరు మిర్చి యార్డులో ఎన్నో రైతుల కన్నీటి గాథలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగా రెడ్డి, పచ్చల శివాజీ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. జగన్నాథం, కంజుల విఠల్ రెడ్డి, పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవల పూడి రాము, ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు హనుమారెడ్డి, వీరారెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం

విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ



విశేష అర్చన చేస్తున్న విశ్వంజీ

ప్రత్తిపాడు: ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం కలు గుతుందని విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ అన్నారు. విశ్వంజీ జన్మదిన వేడుకల్లో భాగంగా మూడవ రోజైన సోమవారం మండల పరిధిలోని చినకోండ్రుపాడు విశ్వనగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛ రణల మధ్య విశ్వంజీ ఔదంబర వృక్ష పీఠ సుస్థా పిత దత్త గురువులకు విశేష అర్చన చేశారు. అనంతరం యాగశాలలో వేద పండితులు శాస్త్రో క్తంగా అగ్ని ప్రతిష్ఠ, మహాగణపతి హవనం, సుదర్శన నారసింహ, శ్రీ మహారుద్ర హవ నములు, స్థాపిత దేవతా పంచోపచార పూజ, నీరాజన, మహామంత్రపుష్ప చతుర్వేద సేవలను చేశారు. తొలుత శాంతిపాఠం, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యమేళన ప్రాశనం, రక్షాబంధనం, ఆచార్యాది ఋత్విక్ వరణం, వాస్తు, నవగ్రహ, యోగిని, క్షేత్రపాలక, సర్వ తోభద్ర, సుదర్శన నారసింహ, మహామృత్యుం జయ సప్త చిరంజీవి ఆవాహనం, అఖండదీప స్థాపన కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. విశ్వమానవ సమైక్యతా సంసత్ కన్వీ నర్ ఆకుల కోటేశ్వరరావు, కామేశ్వరి దంపతు లతో విశ్వంజీ ప్రత్యేక పూజలు చేయించారు. రాత్రి ఆడిటోరియంలో విశ్వణి కూచిపూడి నాట్య ప్రదర్శన, లోల మనస్వి, నిధిమల భరతనాట్య ప్రదర్శన, కొటూరి గాయత్రి సంగీత విభావరి, ఫణికుమార్ వేణుగాన కచేరీలు అలరించాయి.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

మరో ఇద్దరు పరార్



సమావేశంలో మాట్లాడుతున్న తాడేపల్లి సీఐ కల్యాణ్ రాజు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరి ధిలోని సీతానగరం రైల్వే బ్రిడ్జి సమీపంలో గం జాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపు లోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారయ్యారు. ఈ సంఘటనపై సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కల్యాణ్ రాజు వివ రాలు వెల్లడించారు. విజయవాడలోని విద్యాధర పురానికి చెందిన గుమ్మడి సాయికుమార్ మరో ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలసి సీతానగరం రైల్వే బ్రిడ్జి వద్దకు వెళ్లామని తెలి పారు. ఈ దాడిలో సాయికుమార్ వద్ద 1050 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, అదు పులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఉండవల్లికి చెం దిన మహేష్, విజయవాడకు చెందిన కోటి పరా రయ్యారని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న సాయికుమార్‌ను కోర్టుకు హాజరు పరచను న్నామని తెలిపారు. గంజాయి అమ్మకాలతో పాటు తాగే వారిపై కూడా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ వర్కర్స్ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘ నాయకులు

లక్ష్మీపురం: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపులో భాగం గా గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం నిర సన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సి పల్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. తీరా గద్దె నెక్కాక వాటిని మరిచిందని విమర్శిం చారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌ను రద్దు చేసి దాని స్థానంలో ప్రైవేట్ కంపెనీలకు, ఏజెన్సీలకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఉద్యోగుల జీవితాలతో వారు చెలగాటం ఆడతారని తెలి పారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని కోరారు. విధుల్లో మరణించిన కార్మికుల కుటుం బ సభ్యుల్లో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆప్కాస్ ఉద్యోగ, కారి ్మకుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరా లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, మంగళగిరి పట్టణ కార్యదర్శి దుర్గారావు, కార్మికులు పాల్గొన్నారు.

వర్సిటీ మహిళల బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభం

పాల్గొన్న ఐదు కళాశాలల జట్లు



పోటీలను ప్రారంభిస్తున్న వర్సిటీ ఫిజికల్ డైరక్టర్ పాల్‌కుమార్, టైనీటాట్స్ స్కూల్ అధినేత కోటేశ్వరమ్మ

నరసరావుపేట రూరల్: మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ ప్రొఫెసర్ పీపీ ఎస్ పాల్‌కుమార్ తెలిపారు. వర్సిటీ అంతర కళాశాలల మహి ళల బాల్ బాడ్మింటన్ పోటీలు కేసానుపల్లిలోని ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రారంభమయ్యాయి. పోటీలో ఐదు జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా పీపీఎస్ పాల్‌కుమార్, టైనీటాట్స్ స్కూల్ అధినేత పాతూరి కోటేశ్వరమ్మలు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు మొబైల్‌కు దూరంగా ఉం టూ ఆటలాడుతూ చదువులో కూడా ముందుండాలని సూచించారు. పోటీలలో ప్రతిభ కన బర్చిన క్రీడాకారులతో వర్సిటీ జట్టును ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కరైకుడిలోని అల్లప్ప యూనివర్సిటీలో నిర్వహించే ఆల్ ఇండియా అంతర వర్సిటీ పోటీల్లో వర్సిటీ జట్టు పాల్గొం టుందని తెలిపారు. పోటీలకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా డాక్టర్ సిహెచ్ వెంకట్రావు, జె.ప్రే మ్‌కుమార్, ఇ.ఆదిబాబు, డాక్టర్ అరుణ సుజాతలు వ్యవహరించారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంను కలిసిన చిట్‌ఫండ్ బాధితులు

- న్యాయం చేయాలని వినతి
- చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఎం హామీ



సీఎం చంద్రబాబుతో బాధితులు

తాడేపల్లి రూరల్: పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెం దిన సాయిసాధన చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్ బాధితులు సోమవారం రాత్రి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసం వద్ద కలిశారు. బాధి తులు చిట్‌ఫండ్ యాజ మాన్యం చేసిన మోసాన్ని సీఎంకు వివరించారు. సుమారు 600 మంది చిట్ ఫండ్ వల్ల నష్టపోయామని తెలిపారు. అందరం పేద లని, తమకు న్యాయం చేయాలని సీఎంను కోరారు. స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు బాధితులకు ధైర్యం చెప్పి, చిట్‌ఫండ్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

గొట్టిపాడు శివాలయంలో చోరీ

- స్వామి వారి వెండి కిరీటంతో పాటు అమ్మవారి బంగారు నగల అపహరణ



దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తున్న సీఐ

ప్రత్తిపాడు: గొట్టిపాడు శివాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి దేవతా మూర్తుల బంగారు, వెండి నగలను అపహరిం చుకుపోయిన ఘటన మండలంలో చోటుచే సుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. ప్రత్తిపాడు మం డలం పెదగొట్టిపాడులోని శ్రీ కాశీ విశ్వేశ్వ రస్వామి దేవస్థానం అర్చకులు ఆదివారం రాత్రి ఎప్పటిలానే పూజలు నిర్వహించి తాళాలు వేసి వెళ్లిపోయారు. అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని దుండగులు ముఖానికి మాస్కు, చేతికి గ్లౌజులు ధరించి ఆల యంలోకి ప్రవేశించారు. ప్రధాన ద్వారానికి ఉన్న పెద్ద పెద్ద తాళాలు పగలగొట్టేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో, ఇనుప కడ్డీలు వంచి గుడి లోపలకు చొరబడ్డారు. నాలుగు కేజీల కాశీవిశ్వేశ్వరుని వెండి నాగాభ రణంతో పాటు సుమారు నలభై గ్రాముల అమ్మవారి బంగారు తాళి బొట్టుతాడు, తాళి బొట్లు రెండు, ముక్కెర, బంగారు బొట్టు బిళ్ల, ఉత్సవమూర్తుల వెండి వస్తువుల అపహరించుకు పోయారు. వీటి విలువ ఎనిమిది లక్షల రూపా యలపైన ఉంటుందని చెబుతున్నారు. సోమవారం ఉదయం గ్రామస్తుడు వెలివెల్లి శ్రీని వాసరావు ఆలయంలో ప్రదక్షిణలు చేసేందుకు వెళ్లాడు. అప్పటికే ఉత్తరం వైపు ద్వారాలతో పాటు తూర్పువైపు ద్వారాలు తీసి ఉండటంతో విషయాన్ని గ్రామస్తులకు, ఆలయ అర్చకులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న వ్యవస్థా పక ధర్మకర్త పచ్చల అప్పారావు ఆలయానికి వచ్చి చూశారు. అప్పటికే దేవతామూర్తుల ఆభర ణాలు కనిపించకపోవడంతో ప్రత్తిపాడు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరు కున్న సీఐ జి. శ్రీనివాసరావు, ఎస్ఐ కె. నాగేం ద్రలు దొంగతనం జరిగిన తీరును పరిశీలిం చారు. స్థానికంగా ఆలయం సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. క్లూస్ టీమ్‌కు సమాచారం అందించడంతో రంగంలోకి దిగి వేలిముద్రలను సేకరించింది. అర్చకుడు బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.